
ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం । 14 । జూలై । 2025 పేజీలు 4


రామారెడ్డి స్కూల్ తండా ప్రాంతంలో


# పెద్దపులి సంచారం

**ఎస్సై లావణ్య**






**రామారెడ్డి జూలై13 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలంలోని స్కూల్ తండా అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరించిన ఆనవాళ్లు కనిపించాయి. ఓ ఆవును చంపిన తరువాత మిగిలిన అవశేషాలు, పంజా గురుతులు తదితర ఆధారాలను పరిశీలించిన అటవీ శాఖ, పెద్దపులి ఉన్నట్టుగా ధ్రువీకరించారు.రామారెడ్డి ఎస్సై లావణ్య పర్యవేక్షించి పలు సూచనలను తీసుకోవాల్సిన అవసరం ఉందని మండల ప్రజలకు తెలిపారు.అటవీ ప్రాంతాలకు అతి సమీపంగా వెళ్లడం, ఒంటరిగా ప్రయాణించడం, రాత్రి వేళ బయటకు వెళ్ళవద్దని. పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి అని అనుమానాస్పద స్థితిలో ఉన్నట్లయితే వెనువెంటనే తక్షణమే పోలీస్ శాఖకు లేదా అటవీ శాఖ అధికారులకు వివరాలు తెలపాలని అన్నారు.



# రైతుల ఆశలు ఆవిరి

## అడుగంటిన పోచారం ప్రాజెక్ట్

- వర్షం కోసం ఎదురు చూస్తున్న కర్షకులు
- ఎండుతున్న బావులు, చెరువులు, కుంటలు
- ఆయకట్టు కింద సాగు ప్రశ్నార్థకం
- ఆందోళనలో అన్నదాతలు

4



## బోనమెత్తిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి దంపతులు

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 13.** బాన్సువాడ పట్టణ కేంద్రంలోని సంగమేశ్వర కాలనీలో ఆషాఢ మాసం బోనాల పండుగలో సతీసమేతంగా పాల్గొన్న బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి పుష్ప , పోచారం శంభు రెడ్డి ప్రేమల, మాజీ డీసీసీబీ ఛైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి , పోచారం సురేందర్ రెడ్డి , కాసుల రోహిత్ బోనాల పండుగ ఉత్సవాలలో బాన్సువాడ పట్టణ నాయకులు ప్రజా ప్రతినిదులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా న్యూ బీసీ కాలనీలో బోనాల ఉత్సవాలు

**రాజంపేట జూలై 13 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని న్యూ బీసీ కాలనీలో ఆదివారం మైసమ్మ, ఎల్లమ్మ అమ్మవార్ల బోనాల ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో జరిగే ఈ ఉత్సవాలు ఈసారి మరింత వైభవంగా సాగాయి. కాలనీలోని ప్రతి ఇంటి నుంచి మహిళలు, బాలికలు వంటివి తాయారుచేసి అమ్మవార్లకు బోనాలు సమర్పించగా, ప్రత్యేక నైవేద్యం అర్పించారు. చిన్నపెద్ద తేడా లేకుండా వందలాది మంది భక్తులు ఉత్సవాల్లో పాల్గొని, సంబరాలను అంబరాన్ని అంటేలా జరిపారు. పిల్లలు ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, హారతులు సమర్పించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కుంటోళ్ళ యాదయ్య, కార్యదర్శి సుతారి లక్ష్మి ,రాజనరసింహులు, గుర్రాల నారాయణ, బండారి సాయిలు, జలగడుగుల నర్సింలు, సాగర్, తోడంగల కృష్ణ తదితరులు ముఖ్యంగా పాల్గొన్నారు. చివరగా ప్రసాద వితరణతో ఉత్సవాలను ముగించారు.

## ఘనంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ గురుపూజ ఉత్సవం

**రాజంపేట జూలై 13 (ప్రజా జ్యోతి)** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపనకు ఈ సంవత్సరంతో 100 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా శత జయంతి ఉత్సవాల ప్రారంభానికి ముందుగా రాజంపేట మండల కేంద్రంలో శ్రీ గురుపూజ ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దోమకొండ ఖండ కార్యవాహకులు మోహన్ రెడ్డి, పిట్ల శ్రీను, గుర్రాల రాము, ప్రవీణ్, అవినాష్, లక్ష్మణ్, నర్సింలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హిందూ బంధువులు, స్వయంసేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.



# మహంకాళికి పట్టు వస్త్రాలు సమర్పణ

**దోమకొండ జూలై 13. (ప్రజా జ్యోతి)** దోమకొండ మండల కేంద్రంలో స్థానిక మహంకాళి (చాముండేశ్వరి దేవి) బోనాల ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ హాజరై ఆదివారం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతర ఆలయ కమిటీ వారు శాలువా కప్పి, అమ్మ అమ్మ వారి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులతో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



### విజయ పాల (బిఎంసి) పున ప్రారంభించిన షబ్బీర్ అలీ

**దోమకొండ జూలై 13.(ప్రజా జ్యోతి)** దోమకొండ మండల కేంద్రంలో విజయపాల శీతల కేంద్రం (బి ఎం సి) నీ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు



మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదివారం ప్రారంభించారు. గతంలో మూసివేసిన ఈ శీతల కేంద్రంలో మళ్లీ పునరుద్దిస్తు ప్రారంభించినట్లు తెలిపారు. శీతల కేంద్రంలో పరిసరాలలో మొక్కలు నాటి నీరు పోసినారు. ఈ కేంద్రంలో పూర్తిస్థాయిలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ మరింత అభివృద్ధి చేయడానికి పై స్థాయి అధికారులకు వెల్లడించినట్లు తెలిపారు. పై అధికారులు సైతం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

**దోమకొండకు 11( ఏ ఎం సి) మంజూరు...**

దోమకొండ మండలానికి పాల ఉత్పత్తి గ్రామీణ సమీకరణ 11 (ఏఎంసి) కేంద్రాలను మంజూరుకు పాల ఉత్పత్తి చైర్మన్ తో మాట్లాడి మంజూరు కు ఆమోదించినట్లు తెలిపారు. కామారెడ్డి నియోజకవర్గం దోమకొండలో పాల ఉత్పత్తిని గ్రామీణ స్థాయి నుండి సేకరించి రైతులను మరింత బలోపేతం చేయడానికి సహకరిస్తుందని అన్నారు. రైతులు ఆర్థికంగా బలోపేతం కావడానికి పాల ఉత్పత్తిని మరింత మెరుగుపరుచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విజయ పాల డైరీ అధికారులు, పాలకవర్గం ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, దోమకొండ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## చెట్లు నాటిన ప్రముఖ శాస్త్రవేత్త

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి జులై 13,** కామారెడ్డి పట్టణ ఆధ్వర్యంలో ఉన్నటువంటి యోగ భవన్ ఆవరణలో ప్రముఖ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి చెట్లను నాటడం జరిగింది తదనంతరం మాట్లాడుతూ యోగ భవన్ నిర్మించిన తీరును ఉన్నటువంటి పరిసరాలను అక్కడ నిర్వహిస్తున్నటువంటి కార్యకలాపాలను చూసి వారిని ఎంతో అభినందించారు. ఇలాంటి చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంలో యోగ చేయడం వలన అందరికి ఎంతో ఆరోగ్యాన్ని పొందవచ్చని తెలిపారు. అలాగే చెట్ల యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని చెట్లను నాటడం వలన భూతాపం తగ్గడమే కాకుండా వర్షాలు పెరుగుతాయని మనకు కావాల్సిన ఆక్సిజన్ అందుతుందని తెలియజేశారు. యోగ భవన్ యొక్క అభివృద్ధికి తను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని నిర్వాహకులకు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు యోగారాంరెడ్డి, కార్యదర్శి రఘుకుమార్ కోశాధికారి రమేష్ కుమార్, మాజీ సర్పంచ్ సిద్ధ గౌడ్, రాజకుమార్, సురేందర్,వెంకటేశం పాల్గొన్నారు

## బాగిర్తిపల్లి లో మొక్కలు నాటే కార్యక్రమం



**బిక్నూర్ జూలై 13.(ప్రజా జ్యోతి)** బిక్కనూరు మండలం బాగిర్తిపల్లి గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదివారం మొక్కలు నాటారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రతి గ్రామంలో మొక్కలు నాటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఎలాంటి సీజనల్ వ్యాధులు లేకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండి పరిసరాలను పరిశుభ్రం తో పాటు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి భావితరాలకు పెద్ద వృక్షాలుగా అందించి పర్యావరణ కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**ఎల్లారెడ్డి జూలై - 13(ప్రజా జ్యోతి)** విద్యభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తుందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. ఆదివారం మండలంలో రూ.3.5 కోట్ల నిధులతో నిర్మిస్తున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ (కేజీబీవీ) నిర్మాణ పనులను ఎమ్మెల్యే స్వయంగా సందర్శించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు, అధికారులతో సమావేశమై నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ నాణ్యతపై రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అదేవిధంగా, రూ.70 కోట్ల నిధులతో నిర్మిస్తున్న అడ్వాన్స్డ్ ఇన్ఫర్మేషన్ అండ్ ట్రైనింగ్ సెంటర్ (ఏఐటీసీ) పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురాబోతున్నామని తెలిపారు. ఇది విద్యార్థులు, యువతకు నూతన అవకాశాల ద్వారాన్ని తెరచుతుందన్నారు మరియు రూ.200 కోట్లతో “యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్” ఏర్పాటుకు సంబంధించిన పనులు త్వరలో ప్రారంభమవుతాయని వెల్లడించారు. ఇది విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధికి, సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని అనేక ప్రభుత్వ పాఠశాలలకు మరమ్మతులు, వసతుల కల్పన కోసం నిధులు విడుదల చేసినట్లు



వివరించారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెరుగుతున్నదని, చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పిస్తున్నారని పేర్కొన్నారు.”విద్యలో సమానత్వాన్ని సాధించేందుకు, ఆధునిక సదుపాయాలతో ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరచడం మా ప్రధాన లక్ష్యం. ప్రతి విద్యార్థి, ప్రతి కుటుంబం నాణ్యమైన విద్య పొందాలి అనే సంకల్పంతో ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రాంరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్, కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తనిఖీలు ముమ్మరం

**కామారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి జూలై 13:** కామారెడ్డి జిల్లా సిరిసిల్ల రోడ్డు వద్ద నిరంతరాయంగా తనిఖీలు చేపడుతున్న సిఐ నరహరి ట్రాఫిక్ ఎస్ఐ మహేష్ వాహనదారులకు పలు సూచనలు ఇస్తూ వాహనాలు జాగ్రత్తగా నడపాలని తమ గమ్యస్థానానికి క్షేమంగా వెళ్లాలని ఎటువంటి మత్తు పదార్థాలు తీసుకోవద్దని సూచనలు ఇస్తూ అవగాహన కల్పిస్తున్నారు వాహనదారులు ఎటు పోయి ఎటువంటి మత్తు పదార్థాలకు అలవాటు పడద్దు అని అటువంటి ఏదైనా సమాచారం మాకు తెలిసినచో చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు



## నట్టల మందు సరఫరా చేయాలి

**మాజీ జడ్పీటీసీ పడిగేలా రాజేశ్వర్ రావు**

**రామారెడ్డి జూలై 13 (ప్రజాజ్యోతి)** గొర్రెల కాపరిల బాధలు విని ప్రభుత్వం గొర్రెలకు నట్టల మందు సరఫరా చేయాలనీ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం గొర్రెల కు మందులు పంపిణి చేసింది. గొర్రెల పంపిణీ చేయడం గాక వాటికి ఎలాంటి వ్యాధులు రాకుండా బాధ్యతాయుతంగా గత ప్రభుత్వంవహించింది.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకుండా వ్యవహరిస్తుందని వెంటనే నట్టల ముందు ఇంకా ఇతర వ్యాధుల మందులను సరఫరా చేయాలని మాజీ జెడ్పిటిసి పడగల రాజేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో గొల్ల మల్లయ్య, కుర్మా లింగం, కుర్మా చిన్న లింగం, కుర్మా రాజయ్య, కుర్మా ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.




## లీగల్ సర్వీస్ అథారిటీ కరపత్రాల ఆవిష్కరణ

**రామారెడ్డి జూలై 13 (ప్రజాజ్యోతి)** లీగల్ సర్వీస్ అథారిటీ నిర్వహణ కరపత్రాలను సదాశివ నగర్ స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై పుష్ప రాజ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కుటుంబ తగాదాలు సీనియర్ సిటిజన్ గ్రామాల్లో జరిగే ఇతర వాగ్దాలను మండల లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా పరిష్కరించుకోవచ్చని అన్నారు.ఆపద సమయంలో పోలీస్ అధికారుల సహాయం కోసం.100. కు ఫోన్ చేసిన విధానంగా న్యాయ సేవ సంస్థ కు కూడా 15100. కు ఫోన్ చేసి ఉచిత న్యాయ సలహాలు పొందచ్చని అన్నారు. వాలంటరీలు ఉచితంగా న్యాయాసలహాలు సూచనలు ఇస్తారని అన్నారు. కమ్యూనిటీ మెడిటేషన్ వాలంటరీలు షేక్ అలీముద్దీన్ అబ్దుల్లాతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికల వసతి గృహం ఆకస్మిక తనిఖీ

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 13.** బాన్సువాడ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహాన్ని ఈరోజు ఆకస్మికంగా తనిఖీ చేసిన బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి హాస్టల్ వసతులపై భోజనం గురించి విద్యార్థినులతో అడిగి తెలుసుకున్నారు పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు.



# ఘనంగా మహంకాళి అమ్మవారి బోనాలు

**నాగిరెడ్డిపేట్,జులై13(ప్రజాజ్యోతి):నాగిరెడ్డిపేట్ మండలంలోని మల్తుమ్మెద గ్రామంలో ఆదివారం మహంకాళి అమ్మకు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా గ్రామంలోని మహిళలు అందంగా అలకరించిన బోనాలను నెత్తిన పెట్టుకొని డీజే సప్పుళ్లు,శివ సత్తుల మధ్య గగ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా మహంకాళి అమ్మవారి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేసి బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు,మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.**







## మైసమ్మకు బోనాలు

**కామారెడ్డి టౌన్ ప్రజా (జ్యోతి జూలై) 13: కామారెడ్డి గడి మైసమ్మ ఆషాడ మాసం సందర్భంగా కామారెడ్డి పట్టణ మేరు సంఘం ఆధ్వర్యంలో బోనాల జాతర ఘనంగా నిర్వహించుకోగా. మైసమ్మకు మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం ప్రెసిడెంట్ కామారెడ్డి జిల్లా క్యాషియర్ మేరు సంఘం కుల బాంధవులు ఇతర సభ్యులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.**

## లంబాడా హక్కుల పోరాట సమితి ఎన్నిక



**రామారెడ్డి జూలై 13 (ప్రజాజ్యోతి)** లంబాడ హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ తేజావత్ బెల్లయ్య ఆదేశాలకు మేరకు,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాణా ప్రతాప్ , రాష్ట్ర కార్యదర్శి వినోద్ నాయక్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా సదాశినగర్ మండల కమిటీగా లంబాడ హక్కుల పోరాట సమితి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.మండల అధ్యక్షుడిగా మాలోత్ పీర్ సింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా అనిల్ కుమార్ నాయక్ ను కామారెడ్డి జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు నునావత్ గణేష్ నాయక్, బద్రి నాయక్ నియామక పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ , గౌరవ అధ్యక్షులు రూప్ సింగ్ నాయక్ , జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షులు ప్రకాష్ నాయక్, ఎల్లారెడ్డి నియోజకవర్గ బాధ్యులు బానోత్ మదన్లాల్ ,కామారెడ్డి టౌన్ అధ్యక్షులు మోహన్ నాయక్ ,రవీందర్ నాయక్, విజయ్ నాయక్ ఎస్,ఎస్ న,గర్ మండలం నుండి 100 ఎల్ ,హెచ్, పి ,ఎస్ కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన వినయ్ రెడ్డి



**ఆర్మూర్, జూలై 13 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్,ను ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, మర్యాద పూర్వకంగా కలిసి ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు.

# బోధన్‌లో ఘనంగా గురుధర్మభిక్ష..



**బోధన్ జూలై 13.(ప్రజాజ్యోతి)** ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ మాసం సందర్భంగా బోధన్ పట్టణంలో జంగం గల్లీలోనీ పురాణే, పౌడయ్య మఠం ఆధ్వర్యంలో గురుధర్మభిక్ష కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా పురాణే, పౌడయ్య మఠం నిర్వాహకులు మాట్లాడుతూ "వీరశైవ ధర్మంలో జంగములు గురువులుగా ఉండి, శిష్యులకు ఇష్టలింగ దీక్షను ప్రసాదించటం ప్రారంభ స్థాయి ఆధ్యాత్మిక ప్రక్రియ అని ఈ సంప్రదాయాన్ని ప్రస్తుత కాలంలో కూడా పునరుద్ధరించి యువతకు పరిచయం చేయడం లక్ష్యంగా ఉందని పేర్కొన్నారు. ఈ విధంగా గురుధర్మభిక్ష కార్యక్రమం ఒక శిష్యుని జీవనంలో గురువుకలిగిన స్థానాన్ని గుర్తుచేస్తూ పౌరాణిక ధర్మాన్ని ప్రతిపాదిస్తూ ఆధ్యాత్మిక సంస్కృతిని భవిష్యత్తు తరాలకు సజీవంగా నిలవడం కొరకు ఈ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వీరశైవ లింగాయత ప్రముఖులు మాట్లాడుతూ గురువులను గౌరవించడం తమ సాంప్రదాయమని తమ పూర్వీకుల నుండి కొనసాగుతున్నదని భవిష్యత్ తరాలకు మార్గ నిర్దేశంగా నిలుస్తుందని ఇది ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత ప్రముఖులు ఎంబెల్లి గంగారాం, కర్నే హనుమంతరావు, కర్నే శంకర్, కర్నె శ్రీను, వీరప్ప, శివలింగ, మాలింగ్ పటేల్, నవీన్, తదితర వీరశైవ శిష్యులు కార్యక్రమాన్ని ఆకట్టుకునేలా నిర్వహించారు. ఇందులో పురాణే పౌడయ్య మఠ నిర్వాహకులు పురాణే అజయ్ కుమార్, పౌడయ్య రాజేందర్ కుమార్, పురాణే దిలీప్ కుమార్, జంగమ సమాజం పట్టణ అధ్యక్షుడు నర్సింగ్ అప్ప, కార్యదర్శి శంకర్ అప్ప, జిల్లా డిడిఎన్ అధ్యక్షులు రాచప్ప, శివలింగ అప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల పండగ



**బోధన్ జూలై 13.(ప్రజాజ్యోతి).** ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంప్ గ్రామంలో ఆదివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఇంటికొక్క బోనంతో డప్పుచప్పుళ్ల నడుమ మహిళలు బోనాలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా పెద్దమ్మ గుడికి తరలి వెళ్లారు. పెద్దమ్మ తల్లికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురువాలని, పాడి పంట చల్లగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం



**డిచ్‌పల్లి ప్రజాజ్యోతి జూలై 13** డిచ్‌పల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే.. చెన్నై నుంచి గురుగ్రాము వెళ్తున్న ఓ కంటెయినర్ అద్దం పగలడంతో ఆదివారం ఉదయం డిచ్పల్లి వద్ద రహదారి పక్కన ఆపి పరిశీలిస్తున్నాడు. ఈ సమయంలో వెనుక నుంచి వచ్చిన మరో కంటెయినర్ ఢీకొట్టింది. ప్రమాదంలో కంటెయినర్లో ఉన్న క్లీనర్ బయట పడడంతో చక్రాల కింద పడి మృతి చెందాడు. కాగా.. డ్రైవర్ గాయాలతో బయట పడ్డాడు. దీంతో భారీగా ట్రాఫిక్ జాం అయ్యింది. డిచ్పల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ క్లియర్ చేశారు. గాయపడిన డ్రైవర్ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తర లించారు. క్లీనర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.



# రైతుల ఆశలు ఆవిరి

## అడుగంటిన పోచారం ప్రాజెక్ట్

## వర్షం కోసం ఎదురు చూస్తున్న కర్షకులు

## ఎండుతున్న బావులు, చెరువులు, కుంటలు

## ఆయకట్టు కింద సాగు ప్రశ్నార్థకం

## ఆందోళనలో అన్నదాతలు

**నాగిరెడ్డిపేట్,జులై13(ప్రజాజ్యోతి):** వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు గడిచిన ఇప్పటికి ఒక్క భారీ వర్షం కురవలేదు.దింతో వ్యవసాయ పనులు మందకొడిగా సాగుతున్నాయి. వేలాది ఎకరాలకు ఆయువుపట్టు అయిన పోచారం అడుగంటింది. వర్షా కాలం ప్రారంభమై నెల గడుస్తున్న ప్రాజెక్ట్ లోకి చుక్కనీరు రాక బోసిపోయింది. ఓవైపు, కాలం కరిగిపోతుంటే చినుకు జాడ లేక రైతాంగం ఆందోళన చెందుతున్నది.నల్లటి మబ్బులతో కమ్ముకొస్తున్న ఆకాశం వైపు ఆశగా చూస్తున్నది.వానల్లేక, ప్రాజెక్టులో నీళ్లు లేక బోర్లు వట్టిపోతున్నాయి.దీంతో ఆయకట్టు రైతాంగం ఆందోళన చెందుతుంది .గత వారం రోజుల క్రితం కురిసిన వర్షాలతో ఆయకట్టు రైతులు వరి నాట్లు వేసుకున్నారు కానీ వర్షాలు మళ్ళి కనబడకపోవడంతో ఆకాశం వైపు చూస్తున్న అన్నదాతలు ఎదురుచూస్తున్నారు.కాలం ఇలాగే ఉంటే రైతుల బతకులు ఆగమేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నలుగురికి అన్నంపెట్టే రైతు బతుకుదెరువు కోసం తిరిగి వలసపోయే పరిస్థితి వస్తుందని పోచారం ఆయకట్టు రైతులు వాపోతున్నారు.

### రెండు మండలాలకు వరప్రదాయిని పోచారం ప్రాజెక్ట్

ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట మండలాల రైతులకు సాగు, తాగునీరు అందిస్తున్న వరప్రదాయిని.. అన్నం పెట్టే అన్నపూర్ణ అని ఈ ప్రాంత ప్రజలు ఇష్టంగా పిలుచుకొంటారు. అలాంటి ప్రాజెక్టు నేడు నీరు లేక బోసిపోతున్నది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 1464 ఎంసీఎఫ్‌టీలు (1.83 టీఎంసీలు (ప్రధాన కాలువ వద్ద 5.9 అడుగులు)) కాగా ప్రస్తుతం జీరో లెవల్‌కు పడిపోయింది.

### 15 వేల ఎకరాలకు ఆయువుపట్టు..

పోచారం ప్రాజెక్టు ప్రధాన కాలువ ఎల్లారెడ్డి,నాగిరెడ్డిపేట మండలాల్లో 53 కిలోమీటర్లు విస్తరించి ఉంది.73 ప్రధాన డిస్ట్రిబ్యూటర్లతో పాటు మరో పది చిన్న డిస్ట్రిబ్యూటర్లు ఉన్నాయి. అధికారికంగా 10 వేల 500 ఎకరాలు నీరందుతున్నా,అనధికారంగా 15 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుంది.

### వట్టిపోతున్న బోరు బావులు..

ఒక్క భారీ వర్షం కురవకపోవడంతో బావులు,చెరువులు ,కుంటలు నీళ్లు లేక వేలవేలబోతున్నాయి. ప్రతి సంవత్సరం జులై వరకు వరి నాట్లు పూర్తయ్యేవి కానీ ఇప్పటికి 50 శాతం వరకే వరి నాట్లు పూర్తయ్యని వర్షాలు లేక ప్రాజెక్టు అడుగంటిపోవడంతో నాగిరెడ్డిపేట,మండలాల్లోని ఆయకట్టు కింద పంటల సాగు ప్రశ్నార్థకంగా మారింది.జిల్లాలోని గాంధారి, తాడ్వాయి లింగంపేట్ మండలాల్లో కురిసే వర్షాలతో పోచారం ప్రాజెక్టులోకి వరద నీరు చేరుతుంది. జూన్,జులై నెలల్లో కురిసే వర్షాలతో ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో నిండుతుంది కానీ ఈ సారి సరైన వర్షాలు లేక ప్రాజెక్ట్ వేలవేల బోతుంది.దాంతో భూగర్భ జలాలు అడుగంటి బోర్లు వట్టిపోతున్నాయి.తొలకరి వర్షాలకు కోటి ఆశలతో అప్పులు చేసి వేసుకున్న పంటలు వరుణుడు ముఖం చాటేయడం, బోర్లు ఎత్తిపోతుండడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి తలెత్తిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### రైతు బతుకులు ఆగమే



వాడి గ్రామా శివారులో నాకు ఐదు ఎకరాల భూమి ఉంది అందులో మూడేకరాల వరకు ప్రాజెక్టు నిండుతోనే సాగువతది.ఇప్పటివరకు కురిసిన వర్షాలతో వరి నాట్లు వేసాను కానీ ప్రాజెక్ట్ నిండకపోతే పంటలు పండడం కష్టమే దాంతో మా రైతులు బతుకులు ఆగమవుతాయి. మా గ్రామ శివారు చాలా మంది రైతులు ప్రాజెక్టు పైనే ఆధార పడుతాం కానీ ఈ సారి వర్షాలు సరిగా కురవక ప్రాజెక్టులోకి చుక్కనీరు రాకపోవడంతో బోరుబావుల ఆధారంగా పంటలు సాగు చేసుకుంటున్నాం. ప్రాజెక్టులో 15 అడుగుల నీరు ఉంటేనే బోర్ల నుంచి నీళ్లు వస్తాయి. లేకపోతే వట్టిపోతాయి.

**- శాగంటి భవేష్ వాడి గ్రామా రైతు**

### నీళ్లు వస్తేనే సాగు పనులు



పోచారం గ్రామంలో నాకు 30 గుంటల భూమి ఉంది. కేవలం ప్రాజెక్ట్ నీటితోనే పంట సాగువతది.వరి నారు పోసి 20 రోజులు గడిసింది. పోసిన నారు ముదిరిపోయింది. నారు పోసిన నేల రోజుల నాట్లు వేయాల్సి ఉండగా ప్రాజెక్ట్ నీటి కోసం ఎదురు చూస్తున్నా.

**-కంచరీ రమేష్ పోచారం గ్రామ రైతు**

# బోనం ఎత్తిన రోహిత్

## ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటిన కాసుల

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 13.** బాన్సువాడ నియోజకవర్గం బాన్సువాడ పట్టణ కేంద్రంలో గౌలిగూడలో ఆశాడమాస బోనాల పండుగలో పాల్గొన్న బాన్సువాడ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కాసుల రోహిత్ బాన్సువాడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ మన్సూర్ స్వయంగా బోనం ఎత్తుకుని ఊరేగింపులో పాల్గొన్న కాసుల రోహిత్ తోపాటు అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం గుడి ప్రాంగణంలో కాసుల రోహిత్ చెట్లు పంపిణీ చేసి మొక్కలు నాటారు.



